# సీబీఐటీ 2000 సంవత్సర పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు విజయవంతంగా నిర్వహణ







**హైదరాబాద్, (శుభోదయం న్యూస్):**

హైదరాబాద్‌లోని చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో 2000 సంవత్సరంలో చదవు పూర్తి చేసుకున్న విద్యార్థుల తమ సిల్వర్ జూబ్లీవేడుకలు మరియు ప్రొఫెసర్ల సత్కార సభను 20 డిసెంబర్ 2025న సీబీఐటీ అసెంబ్లీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు పూర్వ విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి మరింత ఉల్లాసభరితమైన, నాస్టాల్జిక్ వాతావరణాన్ని తీసుకొస్తూ, కొంతమంది పూర్వ విద్యార్థులు మధురమైన పాటలు ఆలపించి, తమ విద్యార్థి దశ జ్ఞాపకాలను గుర్తు చేశారు.ఈ సందర్భంగా అలుమ్ని వ్యవహారాల కన్వీనర్ ప్రొఫెసర్ సురేష్ పబ్బోజి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, వివిధ కార్యక్రమాల్లో సీబీఐటీ పూర్వ విద్యార్థులు అందిస్తున్న నిరంతర సహకారాన్ని అభినందించారు. కళాశాల పూర్వ విద్యార్థులు సంస్థకు రాయబారులుగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. వి. నర్సింహులు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, సీబీఐటీ యొక్క గొప్ప వారసత్వం, విద్యా ప్రావీణ్యం మరియు తరతరాల విద్యార్థులను తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్రను ప్రస్తావించారు. తమ పూర్వ విద్యార్థులతో బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తున్న పూర్వ విద్యార్థులను ఆయన ప్రశంసించి, అకడమిక్స్, పరిశోధన, ఇన్నోవేషన్ మరియు మెంటరింగ్ రంగాల్లో మరింత సహకారాన్ని కోరారు. కార్యక్రమంలో భాగంగా, సీబీఐటీకి సేవలందించిన సీనియర్ మరియు మాజీ ప్రొఫెసర్లను వారి నిస్వార్థ సేవలు, మార్గదర్శకత్వం మరియు చిరస్మరణీయ కృషికి గుర్తింపుగా సత్కరించారు. ఈ సిల్వర్ జూబిలీ వేడుకలు అలుమ్ని సభ్యులు తిరిగి కలుసుకుని, జ్ఞాపకాలను పంచుకునేలా, సీబీఐటీతో తమ అనుబంధాన్ని మరింత బలపరిచేలా ఒక విశిష్ట వేదికగా నిలిచాయి.అధ్యాపకులను గౌరవించే సంప్రదాయం మరియు జీవితాంతం పూర్వ విద్యార్థుల అనుబంధాలను జరుపుకునే సీబీఐటీ సంస్కృతిని ప్రతిబింబిస్తూ, ఈ కార్యక్రమం స్మరణీయంగా ముగిసింది.

# వినూత్న బోధనా విధానాలపై ఒకరోజు అధ్యాపకాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించిన సీబీఐటీ

**హైదరాబాద్, (శుభోదయం న్యూస్):**



చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "మీ స్వంత పిసిలను రూపొందించుకోండి: ఒక వినూత్న బోధన మరియు అభ్యాస పద్ధతి" అనే శీర్షికతో ఒకరోజు ప్రత్యక్ష అధ్యాపకాభివృద్ధి కార్యక్రమం 19 డిసెంబర్ 2025న విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మైక్రోప్రాసెసర్లు మైక్రోకంట్రోలర్లు, కంప్యూటర్ ఆర్గనైజేషన్ అండ్ ఆర్కిటెక్చర్, ఎంబెడెడ్ సి అసెంబ్లీ లాంగ్వేజ్ ప్రోగ్రామింగ్ వంటి ప్రధాన విషయాలలో హ్యాండ్స్-ఆన్, కార్యకలాప ద్వారా అధ్యాపకులకు వివరించారు. అదనంగా, తాజా పరిశ్రమ ధోరణులకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక రూపకల్పన, తక్కువ ఖర్చుతో వాస్తవ ప్రపంచ పరిష్కారాలు, అలాగే ఐఓటి , ఆర్ టి ఓ ఎస్ వంటి ఆధునిక సాంకేతికతలపై ప్రాయోగిక అవగాహన కల్పించబడింది.ఈ ఎస్ డి పి కి ముఖ్య అతిధిగా హెడ్ సిఎస్ఈ ఇందిరా గాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ ఉమెన్ ఢిల్లీ ప్రొఫెసర్ ఎస్. రామ నారాయణ రెడ్డి, పాల్గొని అనుభవాత్మక అభ్యాసం మరియు వినూత్న బోధనా విధానాలు విద్యార్థుల అవగాహన, ఆసక్తిని ఎలా మెరుగుపరుస్తాయో వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఈ తో పాటు ఈసిఈ, ఈఈఈ అనుబంధ విభాగాల అధ్యాపకులు చురుకుగా పాల్గొన్నారు. ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రదర్శనలు, చర్చలు పాల్గొన్న అధ్యాపకుల నుంచి విశేష స్పందనను పొందాయి.ఈ కార్యక్రమం సి బి ఐ టి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు గారి మార్గదర్శకత్వంలో నిర్వహించబడగా, ప్రొఫెసర్ ఎస్. చిన రాము, హెడ్ సి ఎస్ ఈ , కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. డా. కొల్ల మోరాజీ, అసోసియేట్ ప్రొఫెసర్ సిఎస్ఈ మరియు డా. కడియాల రమణ, అసోసియేట్ ప్రొఫెసర్ ఎఐ డిఎస్ సంయుక్త సమన్వయకర్తలుగా పనిచేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లు అందజేయబడాయి.

## మీర్ పేట మర్డర్ కేసులో కొత్త ట్విస్టులు

**హైదరాబాద్ :** మీర్పేట్‌లో ఈఏడాది జనవరిలో జరిగిన హత్య గతంలో ఎన్నడూ లేనంతగా టెర్రర్ పుట్టించింది. హత్య కేసులలో మీర్పేట్ కుక్కర్ హత్య వేరు అనేంతలా అత్యంత దారుణంగా భార్యను చంపిన తీరు, తెలుగు రాష్ట్రాల్లో ప్రతీ ఒక్కరూ ఉలిక్కిపడేలా చేసింది. మాజీ ఆర్మీ ఉద్యోగి పుట్టా గురుమూర్తి , తన భార్య మాధవిని పక్కా ప్లాన్ తో హత్య చేయడమేకాదు, ఏకంగా పోలీసులకు సవాలు విసిరేలా ఆధారా?లు సైతం మాయం చేసిన తీరు క్రైమ్ కేసులు చేధించిన ఉద్దండులకే మతిపోయేలా చేసింది. ఇంతలా సంచలనం సృష్టించిన మీర్పేట్ గురుమూర్తి కేసులో తా?జాగా ఊహించని ట్విస్ట్ వెలుగు చూసింది.భార్యను దారుణంగా చంపడానికి భార్య, భర్తల మధ్య గొడవలు, మనస్పర్థలు, పుట్టింటికి వెళుతుందనే ఆగ్రహం, ఇలా ఇవన్నీ కారణాలని ఇప్పటి వరకూ అంతా అనుకున్నారు. కానీ వీటిని మించిన ప్రేమాయణం, మరదలితో సాగించిన అక్రమసం బధమే కారణమనే వార్తలు తాజాగా సోషల్ మీడియాలో, కొన్ని మీడియా ఛానళ్లలో చక్కర్లు కొడుతున్నాయి.నిందితుడు పుట్టా గురుమూర్తి , తన మరదలితో గత కొంత కాలంగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని, ఈ విషయం భార్య మాధవికి తెలియడంతో నిలదీసిందని, ఇదే విషయాన్ని ఇంట్లో తల్లిదండ్రులతో చెప్పడంతో గురుమూర్తిని హెచ్చరించారని మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఊరు పెద్దల్లో పంచాయితీ పెట్టినా గురుమూర్తి తీరు మారలేదనే, మరదలి కోసమే భార్యను కిరాతకంగా చంపాడనే వార్తలు , వీడియో కథనాలు మీడియాలో సంచలనంగా మారాయి. ఇంట్లో ఎవరూ చెప్పినా వినకుండా మరదలితో ప్రేమాయణం కొనసాగిస్తున్న గురుమూర్తికి , ఇదే విషయంపై తరుచూ భార్య మాధవితో గొడవలు పడేవాడని, మరదలితో ప్రేమాయణం ఇంట్లో అందరికీ చెప్పి తనను అల్లరి చేస్తోందని భార్య మాధవిపై కక్ష పెంచుకుని అత్యంత దారుణంగా చంపాడనే ట్విస్ట్ పెను దుమారం రేపుతోంది.అయితే ఈ వార్తలను మీర్పేట్ పోలీసులు ఖండిస్తున్నారు. ఏడాది జనవరి నెలలో సంక్రాంతి సెలవులకు పిల్లలను బంధువుల ఇంటికి పంపి,. ఇంట్లో పిల్లలు లేని సమయంలో కావాలనే భార్య మాధవితో గొడవడి,గొంతు నులిమి ఆమె ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. ఆధారాలు దొరకకుండా మాయం చేసేందుకు భార్య శరీరాన్ని ముక్కలుగా కట్ చేసి , కుక్కర్ లో ఉడబెట్టాడు.ఇలా ఎముకలను సైతం గ్రైండర్ చేసి, సమీపంలోని చెరువులో కలిపేశాడు.

# ఘనంగా ముగిసిన జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాలు 2025

**హైదరాబాద్, (శుభోదయం న్యూస్):**




జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాలు 2025 సందర్భంగా, చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని ఎనర్జీ సేవర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ ఇంధన సంరక్షణ వారోత్సవాలు 2025 ముగింపు కార్యక్రమంలో ఎనర్జీ సెమినార్ విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ సెమినార్‌లో డా. సి. బి. వి. సుబ్బరాయుడు, ప్రొఫెసర్, ఎస్ డబ్ల్యూ ఈ గారు "కృత్రిమ మేధస్సు యుగంలో స్థిరమైన అభివృద్ధి కోసం ఇంధన సంరక్షణ" అనే అంశంపై నిపుణుల ఉపన్యాసం అందించారు. స్థిరమైన అభివృద్ధి సాధనలో ఇంధన సంరక్షణ యొక్క కీలక పాత్రను ఆయన వివరించడంతో పాటు, కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతికతలు ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించడంలో మరియు బాధ్యతాయుత వనరుల నిర్వహణలో ఎలా సహకరిస్తాయో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సెమినార్‌ను అత్యంత ఆసక్తికరంగా, సమాచారప్రదంగా మార్చారు. చర్చల ద్వారా దైనందిన జీవితం మరియు వృత్తిపరమైన వాతావరణాల్లో ఇంధన సామర్థ్య విధానాల అనుసరణపై అవగాహన పెరిగింది. ఈ కార్యక్రమానికి డా. వసంత గౌరి, ప్రొఫెసర్ జి. సురేష్ బాబు మరియు ప్రొఫెసర్ ఉమాకాంత్ చౌదరి కన్వీనర్లుగా వ్యవహరించారు. డా. బి. సురేష్ కుమార్, డా. టి. మురళీ కృష్ణ, డా. కె. వినయ్ కుమార్ రెడ్డి, డా. ఇందిర ప్రియదర్శిని ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లుగా బాధ్యతలు నిర్వర్తించారు. డా. బి. కృష్ణ చైతన్య, డా. నాగిని, డా. కె. మనసా, డా. చైతన్య శ్రీకృష్ణ, డా. ఎల్. సురేష్ కుమార్ మరియు డా. శ్రావణ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో ఈవెంట్ కోఆర్డినేటర్లుగా కీలక పాత్ర పోషించారు. ఈ ఎనర్జీ సెమినార్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా స్థిరత్వం, పర్యావరణ బాధ్యత మరియు అవగాహన ఆధారిత విద్య పట్ల సీబీఐటీ యొక్క దృఢమైన నిబద్ధత మరోసారి స్పష్టమైంది.

# విద్యార్థులకు ప్లేట్ల బహుకరణ...

**పాపన్నపేట మండలం, రిపోర్టర్ ఎం రవీందర్ (శుభోదయం న్యూస్):**



మండల కేంద్రమైన పాపన్నపేట కు చెందిన అడ్వకేట్ స్వర్గీయ చింతల వెంకటేశం జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు ప్లేట్లను బహుకరించారు, ఆయన సతీమణి విజయలక్ష్మి దాతగా వ్యవహరించి 400 ప్లేట్లను అందించారు, వీటిని స్థానిక నాయకుడు నరేందర్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో దాత రజిని కుటుంబ సభ్యులు రజిత రాజశేఖర్, సాయి కృష్ణ, మౌనిక, లక్ష్మీనారాయణ, శ్రీధర్, కిరణ్ అడ్వకేట్లు రాజేష్, రజిని, పాపన్నపేట ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, మాజీ ఉప సర్పంచ్ కలీం, దోసని సంగమేష్, నాయికోటి శీను, బెజగం విట్టల్, చినురి రాములు, ఆకుల నారాయణ, హెడ్మాస్టర్ మహేశ్వర్ ఉపాధ్యాయులు వెంకటేశం అంజాగౌడ్ భట్టు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ జట్టులో ఎంపికైన క్రీడాకారిణి మమతను అభినందించిన డాక్టర్ నరసింహన్ కన్నన్

**తెలంగాణ స్టేట్, బ్యూరో దొమ్మటి శివకుమార్(శుభోదయం న్యూస్):**



డాక్టర్ నర్సింహన్ కన్నన్, పీసీసీ కార్యదర్శి మరియు జి. అరవింద్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి, మహిళల ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఎంపికైన ఎం. మమతను ఘనంగా సత్కరించారు. బోలారం మైదానాల నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన మమత ప్రయాణం హైదరాబాద్‌కు గర్వకారణంగా నిలిచిందని, స్థానిక ప్రతిభ ఎలా శిఖరాలను అధిరోహించగలదో ఆమె ఉదాహరణగా నిలుస్తోందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు రషీద్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.వి. బాల్రాజ్, నాగేందర్, నరేందర్, సతీష్, జుపల్లి రాజ్, గాంధీ తదితరులు పాల్గొని మమతను అభినందించారు. ఆమె భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు రషీద్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.వి. బాల్రాజ్, నాగేందర్, నరేందర్, సతీష్, జుపల్లి రాజ్, గాంధీ తదితరులు పాల్గొని మమతను అభినందించారు. ఆమె భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## నూతన సర్పంచ్,ఉపసర్పంచ్ లకు ఘన సన్మానం

**బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):**



కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామ పంచాయతీకి ఇటీవల ఎన్నికైన సర్పంచ్ ధర్మతేజ,ఉప సర్పంచ్ కులకర్ణి పరమేష్ లకు హనుమాన్ ఆలయ అన్నదాన కమిటీ ఆధ్వర్యం లో శనివారం రోజు హనుమాన్ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయం లో జరిగిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ ధర్మతేజ ఈ కార్యక్రమం లో హనుమాన్ ఆలయ అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి గ్రామ సర్పంచిని సన్మానించిన వ్యాపారస్తులు హౌస్ ల యాదగిరి నాల చెరువు శ్రీనివాస్ గౌడ్

**మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం వెల్దుర్తి గ్రామ సర్పంచ్ బిజెపి అభ్యర్థిగ అఖండ మెజారిటీతో గెలుపొందిన ఆదర్శ గారిని వెల్దుర్తి పట్టణ నాయకులు సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామ అభివృద్ధికి మ వంతు సహకారం ఉంటదని ప్రజలు నీ మీద నమ్మకంతో ఇంతకుముందు చేసిన సర్పంచులు వాళ్ల స్వార్థం కోసం వాళ్ళ పార్టీ కార్యకర్తల కోసం పనిచేశారని మార్పు కోసం బిజెపి తో అభివృద్ధి సాధ్యమని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని నీకు అందరు సమానం అని నీ దగ్గరకు వచ్చిన వారి తీర్చే బాధ్యత నీ పైన ఉన్నదని ఇక ముందు జరగబోవు ఎంపీటీసీ ఎలక్షన్లలో బిజెపి పార్టీ అఖండ మెజారిటీతో గెలవాలని ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కోదండ కృష్ణ గౌడ్ బిజెపి జిల్లా నాయకులు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ జగ్గా అశోక్ గౌడ్ ఎండి ఇబ్రహీం కోమటి శెట్టి శ్రీనివాస్ గుప్తా కె.పి గణేష్ గుప్తా పాల్గొన్నారు

## మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామాయంపేట(శుభోదయం న్యూస్):**



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకవ వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం రామాయంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గజవాడ నాగరాజు సుందర్ సింగ్ దండు శివ దేమే యాదగిరి చింతల యాదగిరి బోట్ల బాబు దేవుని రంజిత్ చింతల నరేష్,పార్టీ కార్యకర్తలు పరిశీలించారు.వార్డు పరిధిలో చేపడుతున్న రోడ్లు,డ్రైనేజీ,మౌలిక వసతుల పనుల పురోగతిని వారు సమీక్షించారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు.పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను కోరారు.అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

